క్లుప్తంగా

బోరు ప్రారంభించిన ఎమ్మెల్యే

పుల్లంపేట : మండల పరిధిలోని రంగంపల్లి పంచాయతీ హరిజనవాడలో ఆదివారం రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ తాగు నీటి బోరును ప్రారంభించారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ముక్కా సాయివికాస్‌రెడ్డి, వెంకటసుబ్బా రెడ్డి, రెడ్డయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీలో ముగ్గురికి చోటు



జయసింహ, మణికంఠ, మనోహర్‌రెడ్డి

పుల్లంపేట : తిరుపతి జిల్లా వరదయ్యపాలెం లో విశ్వహిందూ పరిషత్ విస్తృతస్థాయి సమా వేశం ఆదివారం జరిగింది. సమావేశంలో పుల్లంపేట మండలానికి చెందిన ముగ్గురిని జిల్లా కార్యవర్గంలోకి తీసుకున్నారు. పీఎస్ జయసింహను జిల్లా సహాయ కార్యదర్శిగా, మణికంఠను జిల్లా ధర్మ సంస్కరణ కార్యక ర్తగా, మనోహర్ రెడ్డిని జిల్లా సహాయక కార్యద ర్శిగా ఎంపిక చేసినట్లు విశ్వహిందూ పరిషత్ వారు తెలిపారు.

గాలివీడు తహసీల్దార్‌గా భాగ్యలత

గాలివీడు : మండల తహసీల్దార్‌గా భాగ్యల తను నియమించారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయి. ఈమె ప్రస్తుతం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వర్తి స్తున్నారు. తహసీల్దార్‌గా రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

కంటి వైద్య శిబిరానికి స్పందన



మాట్లాడుతున్న నిర్వాహకులు

లక్కిరెడ్డిపల్లె : మానవత, లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తిరుపతి శ్రీ వెంక టేశ్వర అరవింద్ కంటి ఆస్పత్రి వైద్యులు ఎస్.రవీంద్ర పర్యవేక్షణలో వైద్యులు వంశీ కృ ష్ణ, రవితేజ, గౌరీ శంకర్‌లు శిబిరంలో రోగు లకు వైద్య పరీక్షలు చేశారు. దాదాపు 205 మం దికి పరీక్షలు జరిపి, 49 మందికి ఆపరేషన్‌లకు సిఫార్సు చేశారు. అనంతరం పలువురు దాతలు ఉదయం అల్పాహారం, భోజనం ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యే ఆకేపాటితో మాజీ ఎమ్మెల్యే భేటీ



రాజంపేట రూరల్ : ఎమ్మెల్యే ఆకేపాటి అమరనా థరెడ్డితో రాజంపేట మాజీ ఎమ్మెల్యే కసిరెడ్డి మద న్‌మోహన్‌రెడ్డి ఆదివారం భేటీ అయ్యారు. ముం దుగా ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆకేపాటికి మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం మదన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య, క్షేమ సమాచా రాలను ఆకేపాటి అడిగి తెలుసుకున్నారు.

దూడల పరిశీలన

రైల్వేకోడూరు అర్బన్ : లింగ నిర్ధారణ వీర్యం ద్వారా జన్మించిన దూడలను ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పరిశీలించారు. స్థానిక శెట్టిగుంట పశువై ద్యశాలలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ శైలజ, రూపా నందరెడ్డి, పశువైద్యులు పాల్గొన్నారు.

పోస్టుమార్టం చేయలేదని ఆందోళన

మదనపల్లె సిటీ : కోసువారిపల్లెలో ట్రాక్టర్ ఢీకొని మృతి చెందిన చిన్నారి రూపశ్రీకి పోస్టుమార్టం చేయడంలో ఆలస్యం చేయడంపై మృతురాలి బంధువులు స్థానిక జిల్లా ఆస్పత్రి వద్ద ఆదివారం ఆందోళన చేశారు. శనివారం సంఘటన జరిగినా ఆదివారం కూడా పోస్టుమార్టం చేయడంలో ఎం దుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆ సం ఘటనలో తంబళ్లపల్లె ఎస్ఐ నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. పోలీసులు రం గ ప్రవేశం చేసి సర్దుబాటు చేశారు.

ధరాఘాతం.. పేదింట పెనుభారం

రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరు కులు పేద, మధ్య తరగతి ప్రజల జేబులను గుల్ల చేస్తున్నాయి. జేబునిండా సొమ్ము తీసుకె ళ్లిన సంచి నిండా సరుకులు, కూరగాయలు తెచ్చుకోలేని పరిస్థితి. వంటింట్లో వండుకునే లోపే సామాన్యుడికి మంట పెడుతున్నాయి. ఏం కొనేటట్టులేవు.. ఏం తినేటట్టులేవు అన్న చందంగా సామాన్యుడి బతుకు తయారైంది.

- కూరగాయలు, నిత్యవసర సరుకులకు రెక్కలు
- ఇంటింటా భగ్గుమంటున్న మంటలు
- ఆందోళనలో పేద, మధ్యతరగతి ప్రజలు



ధరలు పెరుగుదల ఇలా..		
నిత్యావసర సరుకులు	20 రోజుల క్రితం కిలో ధరలు	ప్రస్తుత కిలో ధరలు
శనగబేడలు	రూ.65లు	రూ.80
వేరుశనగ పప్పు	రూ.110	రూ.120
తెల్లగడ్డలు	రూ.200	రూ.205
కందిపప్పు	రూ.170	రూ.175
ఎండుమిర్చి	రూ.200	రూ.210
ఉద్దిబేడలు	రూ.120	రూ.130
కొబ్బరి	రూ.200	రూ.220
దనియాలు	రూ.200	రూ. 220
బెల్లం	రూ.50	రూ.60
చింతపండు	రూ.120	రూ.140

పుల్లంపేట : రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అయ్యింది. నిత్యవసర, కూరగాయల ధర లను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ప్రజలు అనుకుంటు న్నారు. ఎన్నికల ముందు నిత్యవసర ధరలు తగ్గి స్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి అధికారం లోకి వచ్చాక వాటి మాట పట్టించుకోలేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. నానాటికి పెరుగుతున్న నిత్యవసర సరుకులు వల్ల పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. మార్కెట్‌లో ఉప్పు, పప్పు, వంట సామగ్రి, కూరగాయలు కొండెక్కి కూర్చొన్నాయి. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో బియ్యం, కందిపప్పు కౌంటర్లు ఏర్పాటు చేసి ధర తగ్గిస్తామని మాటలు చెప్పారే తప్పా ఆచరణలో అవేవి కనిపించడంలేదు. గతంలో నలుగురు ఉండే కుటుంబం కోసం రూ. 4 వేలు నిత్యవసర వస్తువు లకు ఖర్చు అవుతుండగా ప్రస్తుతం రూ.1000లు అదనంగా ఖర్చు చేయాల్సి పరిస్థితి. కూరగాయల ధరలైతే ఆకాశాన్నంటుతున్నాయి. రెక్కాడితే డొక్కాడని వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంది. కూటమి ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న సామాన్య ప్రజలకు నిరాశే మిగిలింది. ప్రతిరోజూ అవసర మయ్యే పప్పు, ఉప్పు, చింతపండు తదితర వస్తు వుల ధరలు రోజురోజుకు భగ్గుమంటున్నాయి.

ప్రజలపై భారం.. సర్కారు తీరు ఘోరం

అదును చూసి విత్తనం వేయాలన్న చందంగా మార్కెట్ వ్యాపారాలు సమయం చూసి ధరలు పెం చుతున్నారు. గడిచిన రెండు నెలల్లో నిత్యవసర వస్తు వుల ధరలు పైపైకి పెరుగుతున్నాయి. అందుకు నిద ర్శనం కృత్రిమ కొరత నియంత్రించి ధరలను అదుపు చేయాల్సిన వాణిజ్య, రెవెన్యూ, మార్కెటింగ్ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడమే. అధికారుల నిర్లక్ష్యాన్ని అదునుగా భావించిన బడా వ్యాపారులు సామాన్యుల శ్రమను దోచుకుంటు న్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పం దించి సామాన్యులకు అందుబాటులో నిత్యవసరాల ధరలను ఉంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ధరలను నియంత్రించాలి



కూలీనాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. నిత్యావసర సరుకులు రోజురోజుకు పెరుగుతు న్నాయి. కుటుంబ పోషణ భారంగా మారుతోంది. మార్కెట్‌కు వెళ్లాలంటేనే భయం వేస్తోంది. ప్రభుత్వం సామాన్యుడిని ఆదుకునేలా వారికి అం దుబాటులోకి నిత్యవసరాలను తీసుకువచ్చేలా చొరవ తీసుకోవాలి.

\- వెంకటసుబ్బయ్య, ఎలక్ట్రీషన్, అనంతంపల్లి

కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి



కూరగాయల ధరలు రోజురోజుకు ఆకాశాన్నంటు తున్నాయి. రెక్కాడితేగానీ డొక్కాడని జీవితాలు మావి. మా ఇంట్లో నిత్యం కూరగాయల కోసం రూ. 100లు నుంచి రూ. 200లు వరకు ఖర్చు చేయాల్సి ఉంది. కావున రైతులకు ప్రభుత్వం కూరగాయల పెంపకానికి ప్రోత్సహించి ధరలు నియంత్రించాలి.

\- రామచంద్ర, ఆర్.గొల్లపల్లి

గంగమ్మకు పొంగుబాళ్లు

రైల్వేకోడూరు అర్బన్ : మండలంలోని రాఘవ రాజుపురం సత్రం అగ్రహారంలో బలిజపల్లి గంగమ్మకు ఆదివారం ఘనంగా అభిషేకాలు, పొంగుబాళ్లు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టైలరింగ్‌పై ఉచిత శిక్షణ

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలోని గిరిజమ్మ వీధిలో ఉన్న గ్లోబల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్నేహితుల రోజు సందర్భంగా మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ నిర్వహించారు. అలాగే మగ్గం వర్క్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో ట్రస్టు అధ్యక్షులు పార్ధసారథి తదిత రులు పాల్గొన్నారు.

చెత్తబుట్టల పంపిణీ



చెత్తబుట్టలను అందజేస్తున్న దృశ్యం

వీరబల్లి : పంచాయతీ అందజేసిన చెత్తబుట్ట లను సక్రమంగా వినియోగించి సహకరిం చాలని ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, పం చాయతీ సర్పంచ్ నాగార్జునాచారిలు తెలి పారు. ఆదివారం వారు పంచాయతీలోని తొగటపల్లెలో గ్రామస్తులకు చెత్తబుట్టలను పంపిణీ చేశారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయా లన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి వరప్రసాద్, గ్రీన్ అంబాసిడర్స్, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరీదేవి జయంత్యుత్సవం

వీరబల్లి : మండలంలో మట్లి చౌటిపల్లెలో వెలసిన చౌడేశ్వరి దేవి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుం చి భక్తులు తరలివచ్చి అమ్మవారికి పూజలు జరిపిం చారు. వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రామాపురంలో ఘనంగా ఉత్సవాలు

రామాపురం : మండలంలోని సుద్దమళ్ల పంచాయతీ ఓబుల్‌రెడ్డిగారిపల్లెలో ఆదివారం చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరి గాయి. అమ్మవారికి ఆలయంలో ఉదయం సుప్ర భాత సేవ, స్వస్తిహవాచకం, మహావిష్ణు పూజ, పం చామృత అభిషేకం, తొగట వీరక్షత్రియుల ఆలయ ధర్మకర్తలు, గ్రామస్తులు పాల్గొని ఉత్సవాలు నిర్వ హించారు. అమ్మవారి మూలవిరాట్‌కు విశేషాలంక రణ చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసా దాలు అందజేశారు. అనంతరం గ్రామోత్సవంలో భజనలు చేస్తూ అమ్మవారిని ఊరేగించారు.

సిద్దవటంలో వైభవంగా ఊరేగింపు

సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం దిగు వపేట గాండ్లపాళెంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి తిరునాల ఆదివారం రాత్రి వైభవంగా నిర్వహిం చారు. తిరునాల సందర్భంగా కమలాపురం మం డలం పెద్దపుత్త గ్రామానికి చెందిన కళాకారుల ఆధ్వ ర్యంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి ట్రాక్టర్‌లో ఊరేగించారు. ఊరేగింపు వెంట భక్తులు నడువగా మంగళ వాయిద్యాలు టపాసుల పేలుస్తూ ముందుకు సాగారు.



వీరబల్లి: పూజలందుకున్న చౌడేశ్వరీ దేవి



రామాపురం: అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



సిద్దవటం: అమ్మవారి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం



రాజంపేట టౌన్: అన్నదానం చేస్తున్న దృశ్యం

రాజంపేటలో..

రాజంపేట టౌన్ : పట్టణంలోని వీరచౌడేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారి జయంత్యుత్సవాన్ని ఆది వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌ను ప్రత్యేక పట్టువస్త్రాలతో, ప్రత్యేక పుష్పాలతో శోభాయమానంగా అలంకరిం చారు. అమ్మవారి జయంతి ఉత్సవాన్ని పురస్కరిం చుకొని భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు జరిపారు. అన్నదానం వీరచౌడేశ్వరీదేవి జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆది నారాయణ ఆధ్వర్యంలో స్థానిక పాతబస్టాండులో అన్నదాన కార్యక్రమాం ఏర్పాటు చేశారు. కార్య క్రమంలో బీజేపీ నాయకులు పోతుగుంట రమేష్‌నా యుడు, పీ.సూర్యచంద్ర, తోట నగేష్, మహేష్, వీవీ.రమణ, శ్రీనివాసులు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన విరూపాక్షమ్మ జాతర



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



అమ్మవారి జాతరలో ఊరేగింపుగా తిరుగుతున్న చాందినీబండ్లు

చిన్నమండెం : మండల పరిధిలోని బోరెడ్డిగారి పల్లెలో కొలువైన విరూపాక్షమ్మ జాతర వైభవం గా జరిగింది.

ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్ మూర్తిని పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. మంత్రి ఆధ్వర్యంలో 3 చాంది నీబండ్లు రాగా పెద్ద ఎత్తున భక్తాదులు అమ్మవా రిని దర్శించారు.

నల్లగంగమ్మకు ఆషాఢ అమావాస్య పూజలు

సంబేపల్లె : మండల కేంద్రంలోని వెలిసియున్న దేవరరాయి నల్లగంగమ్మ ఆలయంలో ఆదివారం ఆషాఢ అమవాస్య పూజలు నిర్వ హించారు. ముందుగా వేపాకులతో ఆలయ ప్రాంగణమంతా శుద్ధి చేశారు. అర్చకలు అమ్మ వారికి ప్రత్యేక పూజలు, అర్చకులు, అభిషేకాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించుకొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి చేద్దాం

సర్వసభ్య సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

గాలివీడు : మండల స్థాయి అదికారులు, మండల ప్రజాప్రతినిధులు అందరం సమన్వయంతో పని చేసి మండలాభివృద్ధికి కృషి చేద్దామని మంత్రి మం డిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జల్లా పద్మావతమ్మ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని శాఖలలోకెల్లా రెవెన్యూ చాలా ముఖ్యమైందన్నారు. ఈ శాఖలో అధికారులు నీతి నిజాయతీతో ప్రజలకు సేవలందించాలన్నారు. ఎక్కడా భూ సమస్యలు లేకుండా ప్రక్షాళన చేయాలన్నారు. అనర్హులకు భూ పంపిణీ చేయడం జరిగిందని వాటిపైన ఉన్నత స్థాయి అధికారులతో ఎంక్వైరీ చేయించి పేద ప్రజ లకు న్యాయం చేస్తామన్నారు. శిశు సంక్షేమ శాఖాధి కారులు బాధ్యతగా పనిచేసి అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. గతంలో మం జూరైన ఇళ్లపై ఉన్నతాధికారులకు ఎంక్వైరీ చేయించి అర్హులకు న్యాయం చేస్తామన్నారు. ఆగస్టు 15న అన్నా క్యాంటిన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ రమణారెడ్డి, ఎం పీడీఓ శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి శాశ్వత పరిష్కారమే ధ్యేయం

రామాపురం : శాశ్వత తాగునీటి సమస్య పరిష్కా రమే ప్రభుత్వమే ధ్యేయమని రాష్ట్ర మంత్రి మండిప ల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని నల్లగు ట్టపల్లె పంచాయితీలోని బీసీ కాలనీ, కొత్తపల్లి గ్రామాలలో ఆదివారం రక్షిత మంచినీటి పథకాన్ని మాజీ శాసనసభ్యులు గడికోట ద్వారకనాథరెడ్డితో కలిసి ప్రారంభించారు. బోర్ల ఏర్పాటుకు సహకరిం చిన టీడీపీ నాయకులను అభినందించారు. కార్యక్ర మంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆశ కార్మికులకు కనీస వేతనం అమలుచేయాలి



ఆశ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షురాలు సుభాషిణి

రాజంపేట రూరల్ : ఆశ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్య క్షురాలు పి.సుభాషిణి, జిల్లా ఇన్‌చార్జ్ గుంటి వేణుగో పాల్‌లు డిమాండ్ చేశారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు రత్న అధ్యక్షతన రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల ఆశ కార్యకర్తలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ అసంఘటిత రం గంలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ, అంగనవాడీ కార్యకర్తలపై జరుగుతున్న రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. గత ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో యూనియన్‌తో చర్చలలో కుదుర్చుకున్న ఒప్పందం జీఓలను జారీ చేయాలని డిమాండ్ చేశారు. లెప్రసీ, టీబీ, కరోనా అలవెన్సుల బకాయిలను తక్షణం చెల్లించాలని కోరారు. వేతనంతో కూడిన ప్రసూతి, క్యాజువల్, మెడికల్ సెలవలు ప్రకటించి ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఆశ యాప్ పని భారాన్ని తగ్గించి రికార్డులను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. మరణించిన ఆశ కార్యకర్తలకు మట్టి ఖర్చు కింద రూ.20 వేల ఇస్తామని ఇచ్చిన హామీనీ తక్షణమే అమలు చేయాలని కోరారు. రిటైర్మెంట్ వయస్సు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ జీఓ జారీ చేయాలని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన వారికి రూ.5 లక్షలు, పెన్షన్‌గా వేతనంలో సగం అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అసోషి యేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి, కో–కన్వీనర్ సరోజ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షురాలు టి.రాధకృ ష్ణ, జిల్లా గౌరవ అధ్యక్షురాలు ఎం.గంగాధర్, జిల్లా కార్యదర్శులు రాజన్న, భాగ్యమ్మ, ఉపాధ్యక్షురాలు ఎంఎస్ రాయుడు, పట్టణ కార్యదర్శి ఇ.సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి రాములోరి పట్టాభిషేక మహోత్సవాలు

వాల్మీకిపురం : పట్టణంలోని శ్రీ పట్టాభిరామాలయంలో ఈ నెల 9వ తేది నుంచి టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ పట్టాభిరాముడి పట్టాభిషేక మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి క్రిష్ణమూర్తి, నాగరాజ తెలిపారు. 9న సాయంత్రం అంకురార్పణంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు సేనాధిపతి ఉత్సవం, 10వ తేదీన యాగశాల పూజ, స్నపన తిరుమంజనం, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఊంజల్‌సేవ, 6:30 గం టలకు శ్రీ సీతారామ శాంతి కళ్యాణం, రాత్రి 8గంటలకు హనుమంత వాహ నసేవ, 11న ఉదయం యాగశాల పూజ, స్నపన తిరుమంజనం, అనంతరం శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం, గరుడ వాహనంపై పట్టాభిరాముడి నగరోత్సవం కార్యక్రమాలు జరగనున్నాయి. ఉత్సవాల్లో పాల్గొనదలచిన భక్తులు రూ.300 చెల్లించి శ్రీరామ పట్టాభిషేకం ఆర్జిత సేవలో పాల్గొనవ చ్చునని తెలిపారు.

ఆకతాయి చేష్టలతో గుట్టలకు నిప్పు

గుర్రంకొండ : రాష్ట్రంలో ఉత్తరాంధ్ర కోస్తాంధ్ర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసి ప్రజలకు నష్టం సంభవిస్తోంది. కాగా అందుకు విరుద్ధంగా అన్న మయ్య జిల్లాలో మాత్రం వర్షాలు లేక కొండలు, గుట్టలు ఎండిపోతున్నాయి. గుట్టలు, కొండలకు గుర్తుతెలియని వ్యక్తులు ఆకతాయి చేష్టలతో నిప్పు పెడు తున్నారు. గుర్రంకొండ పట్టణానికి సమీపంలోని తోకగుట్టకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించారు. దీంతో శనివారం రాత్రిళ్లు గుట్టలు మొత్తం కాలిపోయాయి. మంచివర్షాలతో పచ్చని పచ్చికబైళ్లతో కళకలాడుతూ ఉండాల్సిన కొండలు, గుట్టలు మాడిపోతున్నాయి. గత ఏడాది ఇదే సీజన్‌లో చెరువులు, కుంటల్లో నీరు పుష్కలంగా ఉండేది. ప్రస్తుతం అందుకు విరుద్ధం గా చుక్క నీరు లేని చెరువులు దర్శనమిస్తుండడం గమనార్హం. ఆగస్టులో గుట్టలు కాలిపోవడం ఇదే మొదటిసారి అని రైతులు చర్చించుకొంటున్నారు.

ప్రకృతి అనుకూలించక.. గిట్టుబాటు ధర లభించక

- వర్షాలు కురవకపోవడంతో ఆగిన దుక్కులు
- పెట్టిన పెట్టుబడి లభించక తమలపాకు రైతుల రోధనలు
- ఆగస్టు మొదలైన సాగుకు సిద్ధంగా లేని రైతాంగం

పుల్లంపేట : వ్యవసాయానికి కాలం కలిసిరాలేదు. ఓ వైపు ప్రకృతి అనుకూలించడం లేదు. మే నెల నుంచి ఇప్పటి వరకు వర్షం కురిసిన దాఖలాలు లేవనే చెప్ప వచ్చు. ఆకాశం రోజూ మేఘావృతంగా ఉంటున్నా వర్షం జాడ మాత్రం కనబడటంలేదు. దీంతో ఉన్న పంటలు తొలగించాలో, నూతన పంటకు శ్రీకారం చుట్టాలో రైతులకు అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారు. సాధారణంగా జూన్ మాసంలో తమలపాకు, అరటి పంటలను ప్రారంభించాల్సి ఉండగా ఆగస్టు నెల వచ్చినా రైతన్నలు పంటల సాగుకు మొగ్గు చూపడం లేదు. ఇందుకు కారణం వర్షం కురవకపోవడమే. మండలంలో రైతులు పెద్దసంఖ్యలోనే తమలపాకు పంటను సాగు చేశారు. రైతులు ఎకరా పొలంలో తమలపాకు సాగు చేయాలంటే రూ.లక్షలతో కూడుకున్న పని. ఈ ఏడాది పూర్తిగా వరుణ దేవుడు కరుణించకపోవడంతో రైతన్నల ఆశలు అడియా శలుగా మారాయి. పెట్టుబడి కూడా రావడంలేదని ఆవేదన పడుతున్నారు. ఇది ఇలా ఉంటే తమల పాకు బుట్ట ధర ప్రస్తుతం రూ.150లు నుంచి రూ. 200ల వరకు పలుకుతుంది. ఖాళీ బుట్ట రూ. 50లు, బుట్ట కూలీ రూ. 100లు ఖర్చు వస్తోంది. దీంతో రైతుకు మిగిలేది శూన్యమే. ఇప్పటికే పలు బోర్లలో నీరు అడుగంటి పోయాయి. దీంతో సాగునీటికి కొరత ఏర్పడింది. తద్వారా ఇప్పటికే పలు పంటలు ఎండిపోవడం వలన తమలపాకు రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది. పంటలు సాగుచేయాలంటే వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సివస్తోంది. పం ట చేతికందే సమయానికి కనీసం కూలీ ధర సైతం రావడం లేదని రైతన్న దిగాలు చెందుతున్నారు. అప్పు చేసి పంట సాగు చేస్తే కనీసం అసలు కూడా రావడం లేదని రైతన్నలు రోధిస్తున్నారు.



మండలంలో సాగులో ఉన్న తమలపాకు పంట